RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 32 సోమవారం 08 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన

# సీఎం రేవంత్ రెడ్డి


- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం



ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి - మిగతా 2 లో

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్
- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో - మిగతా 2 లో


## మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ బృహత్ ప్రక్రియకు పునాది



2 లో

- జీఎస్టీ సంస్కరణలపై వ్యాఖ్యలు
- 2024 జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సమయంలో జీఎస్టీపై తొలిసారి మోదీ తనకు సూచన చేశారని నిర్మల తెలిపారు
- జీఎస్టీ వ్యాపారాల్ని ప్రోత్సహించేలా విధానాల్లో మార్పులు తీసుకురండి' అని మోదీ తనకు సున్నితంగా చెప్పార
- 8ఏళ్లు పూర్తి చేసుకున్న జీఎస్టీని వెంటనే రివ్యూ చేయాలని


## వైజాగ్ గ్లాస్ బ్రిడ్జిపై ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు



2 లో

- వైజాగ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన గ్లాస్ స్కైవాక్
- కైలాసగిరిపై ప్రపంచస్థాయి పర్యాటక ఆకర్షణ
- స్కైవాక్‌పై స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా
- చూడటానికి అద్భుతంగా ఉందంటూ ప్రశంస
- ఎత్తంటే భయమని, అక్కడికి వెళ్లలేనని సరదా వ్యాఖ్య
- వీడియోలలో చూసి ఆనందిస్తానన్న మహీంద్రా

## అంబరాన్ని తాకేలా బెజవాడలో దసరా సంబరాలు




- ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2వరకు విజయవాడ ఉత్సవ్
- దసరా సందర్భంగా ఈ నెల 22 నుంచి వేడుకలు
- సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడోత్సవాలు
- మైసూరు దసరా తరహాలో విజయవాడలో ప్రతి ఏడాది
- ఈ ఉత్సవాలను నిర్వహిస్తామన్న ఎంపీ కేశినేని చిన్ని

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా "విజయవాడ ఉత్సవ్" నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో వినోదభరిత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఉత్సవ నిర్వహణ బాధ్యతను శ్రేయాస్ మీడియా సంస్థ చేపట్టగా, కృష్ణానది తీరం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానం, గొల్లపూడిలోని - మిగతా 2 లో

## రైతుల ఆధార్ ఆధారంగా

# ఎరువుల సరఫరా చేయాలి

- కలెక్టర్లకు సీఎం ఆదేశం
- ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- ఎరువుల సరఫరాని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్లకు ఆదేశం
- అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాని రైతులకు కల్పించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు
- అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు
- అదనంగా రాష్ట్రానికి మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు



ఎరువుల సరఫరా తీరుతెన్నులను క్షేత్రస్థాయికి వెళ్లి స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎరువుల సరఫరాపై రైతుల్లో ఉన్న అనుమానాలు, ఆందోళన తొలగించాలని నిర్దేశించారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ - ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువుల సరఫరా చేపట్టాలని సూచించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష జరిపారు. జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని అధికారులు ఇచ్చిన సమాచారంతో పోల్చి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి, డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను కలెక్టర్లు సీఎంకు వివరించారు. ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని రైతులకు డిమాండ్ మేరకు అందుతున్నాయని అధికారులు చెప్పారు. అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి అదనంగా 41,000 టన్నులు: ఎరువులు కాకినాడ పోర్టుకు రేపు ఒక వెజల్ వస్తుందని - మిగతా 2 లో

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు

# మంత్రి నారాయణ గుడ్ న్యూస్

- వచ్చే ఏడాది మార్చి నాటికి 163 టిడ్కో గృహ సముదాయాలు అందుబాటులోకి వస్తాయన్న మంత్రి నారాయణ
- కర్నూలు శివారులోని జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ
- మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి వసతులు ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ టిడ్కో గృహ లబ్ధిదారులకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 163 టిడ్కో గృహ సముదాయాలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కర్నూలు శివారులోని జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల నివాస అవసరాలతో పాటు సమగ్ర జీవన ప్రమాణాలు కల్పించేందుకే - మిగతా 2 లో



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
సోమవారం 08 - 09 - 2025

# సంపాదకీయం

## మన కాలపు కల్చరల్ కమాండర్



తెలుగు సాంస్కృతిక రంగాన్ని బహుజన విముక్తి దిశగా పదునెక్కించిన ప్రజావాగ్గేయకారుల్లో ముందువరసలో నిలిచే పేరు మాస్టార్జీ. తన ఏడుపదుల జీవితంలో అరవయ్యేళ్లను కళకే అంకితం చేసిన సాంస్కృతిక సేనాని. ఎర్రజెండా పాటకు దీటుగా బహుజన పాటను నిలబెట్టాడు మాస్టార్జీ. తెలుగు సమాజంలో లక్షలాదిమందికి బహుజన సోయిని అందించిన మహావాగ్గేయకారుడు. మూలాల్లోకి వెళ్లి, ఆ చరిత్రనంతా వందలాది పాటల్లోకి ఎక్కించి బహుజన రాజకీయాలు బోధించినవాడు. మూలవాసీ సిద్ధాంతాన్ని యాభై యేళ్ల క్రితమే తెలుగు నేలకు పరిచయం చేసిన దార్శనికుడు. విప్లవోద్యమ పాట పెద్దయెత్తున వెలువడుతున్న కాలంలో మాస్టార్జీ మాత్రం అంబేద్కరిస్ట్ సాంస్కృతిక ఉద్యమానికి పునాదులు వేశాడు. నలుగురు నడిచే దారుల్లో ఎవ్వరైనా నడవగలరు. అలా కాకుండా కొత్త తొవ్వ వేయడం అందరివల్లా కాదు. అలాంటి ప్రత్యేకతను కలిగినవాడు మాస్టార్జీ. ఆయన పాటందుకుంటే అందులో బహుజన రాజకీయ పాఠమే ఉంటుంది తప్ప, అలరించే నిష్ప్రయోజనత ఉండదు.మాస్టార్జీ అసలు పేరు గంగాధరి శ్రీరాములు. తెలుగు నేల మీద చెరగని ప్రభావాన్ని వేసిన సాంస్కృతిక అధ్యాయం జననాట్యమండలి. దాని కళాకారులకు 'రగల్ జెండా' బ్యాలే, దీపారాధన, బాంగ్డా వంటి డ్యాన్సులు నేర్పడానికి మాస్టర్‌గా వెళ్లాడు. అట్లా ఆయనను అందరు మాస్టార్జీగా సంబోధించడంతో, అదే పేరు స్థిరపడిపోయింది. 1952 సెప్టెంబర్ 7న సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని బొల్లారంలో సాధారణ మాదిగ కుటుంబంలో సత్యమ్మ, రాజయ్య దంపతులకు జన్మించాడు. తండ్రి రాజయ్య కూడా వీధి భాగవతం చెప్పేవాడు. ఆ ప్రభావం మాస్టార్జీపైన చిన్ననాడే పడింది. ఇక తన మేనత్త చంద్రమ్మ పాడే జానపద పాటలు కూడా మాస్టార్జీని కళాకారునిగా తీర్చిదిద్దాయి. తన ఏడవ ఏటనే పాటలు రాసే పని మొదలుపెట్టాడు.తెలుగు సమాజంలో విప్లవ గాలులు వీచడం మొదలయ్యాయి. అయినా సరే మాస్టార్జీ మాత్రం అంబేద్కర్ మార్గంలో తన పయనాన్ని కొనసాగించాడు. అందుకు కారణం కులవివక్ష పట్ల ఆయనకు చిన్ననాటి నుంచి తీవ్ర వ్యతిరేకత ఉండడమే. మరోవైపు ఉత్తర భారతాన 1970వ దశకంలో బిహార్‌లోని బెల్చీలో 12 మంది దళితులను ఠాకూర్లు ఊచకోత కోశారు. అలాగే 1975లో భగల్పూర్ జైలులో నలుగురు దళితుల కళ్లు పీకేశారు. ఈ రెండు సంఘటనలు మాస్టార్జీపై తీవ్ర ప్రభావం చూపాయి. దళితుల విముక్తి జరగాలంటే కులనిర్మూలన జరగాలని నిర్ణయించుకున్నాడు ఆయన. అలా ఇప్పటికీ సుమారు 400లకు పైగా పాటలు రచించి బహుజనులను ఆలోచింపజేశాడు.ఈ నేపథ్యంలోనే మాస్టార్జీ రాసిన 'అందుకో దండాలు... బాబా అంబేద్కరా' పాట తెలుగు నేల దశదిశలకూ వ్యాపించింది. ఎక్కడ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగినా ఇప్పటికీ వినపడుతూ ఆ పాట చరిత్రను సృష్టించింది. అందుకే అది అనతి కాలంలోనే ఎనిమిది భారతీయ భాషల్లోకి సైతం అనువాదం అయ్యింది. ఈ క్రమంలో మాస్టార్జీ పేరు ఉమ్మడి రాష్ట్రంలో మార్మోగింది. అది కేవలం భారతదేశం వరకే ఆగిపోలేదు. 2001లో దక్షిణాఫ్రికాలో జరిగిన డర్బన్ సదస్సులో మాస్టార్జీ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆ సదస్సులో నల్లజాతి ప్రజలపైన మాస్టార్జీ ఆశువుగా రాసిన పాటే 'బ్లాక్ ఈజ్ బ్యూటీ'. ఈ పాటకు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులంతా పులకించిపోయారు. అలాగే 2011లో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో సైతం విదేశీయులను మైమరపింపజేసింది మాస్టార్జీ పాట.కళ ద్వారా బహుజనులను మేల్కొల్పాలని సంకల్పించాడు మాస్టార్జీ. అట్లా 1977లో విశ్వజన కళామండలిని స్థాపించాడు. ఇక సాహిత్యం వల్ల ప్రజల్లో కలిగే మార్పును ముందే గుర్తించాడు ఆయన. అందుకే తాను పాటల వరకే పరిమితం కాలేదు. తనలో ఆడి, పాడే కళ ఉంది. దానిని సానబెట్టి అనేక నృత్య రూపకాలు రచించి ప్రదర్శించాడు. వాటితో పాటు ప్రజలను ఆలోచింపజేయడానికి నాటకం మంచి వాహకమని నమ్మాడు. అందుకే "రిక్షా రాజయ్య, స్కోరెంత?, అఖండ విప్లవజ్యోతి అంబేద్కర్, ఇందాకటిది ఉందా?, ఈ పిచ్చికి పేరు పెట్టండి, వంద గొంతులు వెయ్యి డప్పులు, ఔను మల్లా (వీధి నాటకం), కాముడు, అమ్మా...ఆవు" వంటి నాటికలు రచించి, ప్రదర్శించాడు. మట్టిపూలు అనే కవితా సంపుటిని ప్రచురించాడు. ఇక 'గుర్తు కొస్తున్నాయి' కథా సంపుటితో పాటు, అనేక పాటలను వివిధ సందర్భాల్లో పుస్తకాలుగా, సీడీలుగా వెలువరించాడు.అంబేద్కర్ అన్నట్టు "చరిత్ర తెలియనివారు చరిత్రను సృష్టించలేరు". అందుకే బహుజనులకు వారి చరిత్రను తెలియజేసేందుకు పాటను ఒక వాహికగా మార్చుకున్నాడు మాస్టార్జీ. పాట ద్వారా రాజకీయాలు బోధించాలనే సోయి ఆయనలో మెండుగా ఉంది. మనం ఎక్కడి నుంచి వచ్చాం, ఎటు పయనిస్తున్నాం, ఇప్పుడు మనమున్న ఈ దుస్థితికి చరిత్రలో ఎక్కడ మోసం జరిగిందో పాటలోనే విడమరిచి చెప్పడంలో మాస్టార్జీ నిష్ణాతుడు. అందుకే ఆయన లక్షలాదిమంది బహుజనులను ఆలోచింపజేయగలిగాడు. అంతేకాదు మాస్టార్జీ మూలవాసీ సిద్ధాంతాన్ని తెలుగు నేలకు పరిచయం చేశాడు. చరిత్రను బహుజన కోణంలో స్పృశించాడు. ఎర్రజెండా పాటకు దీటుగా బహుజన పాటను సృజించాడు. ఇట్లా తన కాలంలో ముందుకు వచ్చిన ప్రతీ ఉద్యమానికి పాటల మద్దతు తెలియజేశాడు. అణగారిన బాధితుల పక్షాన నిజమైన ప్రజాస్వామికవాదిగా నిలిచాడు.

## టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్




**మొదటిపేజీ తరువాయి** – ఈ ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.

**కర్నూలు టిడ్కో గృహాలపై ప్రత్యేక దృష్టి:**

జగన్నాథగట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న 3,056 గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఇక్కడ రూ.1 కోటి వ్యయంతో తాగునీటి వసతి, అదనంగా రూ.5 కోట్లు మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.పదెకరాల స్థలాన్ని పరిశ్రమల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా స్థానిక ఉపాధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.

## రైతుల ఆధార్ ఆధారంగా ఎరువుల సరఫరా చేయాలి




**మొదటిపేజీ తరువాయి** – దాని నుంచి 15000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల, కృష్ణా, కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని ఈ సమస్య పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని చెప్పారు. ఆ సమస్యని కూడా సత్వరమే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాని పరిశీలించాలని నిర్దేశించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వారు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని సూచించారు.అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాని రైతులకు కల్పించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలానే వచ్చే రబీ సీజన్‌లో వెబ్ ల్యాండ్ – ఈ పంట అనుసంధాంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువుల సరఫరా చేపట్టేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సీఎం నిర్దేశించారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ – పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేర ఎరువులు ఇచ్చే మెకానిజాన్ని తీసుకొచ్చేందుకు అవసరమైన డేటా అనుసంధానం జరగాలని ఆదేశించారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## అంబరాన్ని తాకేలా బెజవాడలో దసరా సంబరాలు




**మొదటిపేజీ తరువాయి** –ఎగ్జిబిషన్ మైదానాల్లో వేడుకలు జరగనున్నాయి.

**వేడుకల ప్రధానాంశాలు:**

కృష్ణానదిలో పడవల పోటీలు, జలక్రీడలు
డ్రోన్ షోలు, బాణసంచా ప్రదర్శనలు (ప్రకాశం బ్యారేజీపై ప్రతిరోజూ)
కిడ్స్ జోన్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్, షాపింగ్ స్టాళ్లు
పున్నమిఘాట్ వద్ద ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్లు, జానపద కళాకారుల ప్రదర్శనలు
తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుర్రకథలు, నాటకాలు, నృత్య ప్రదర్శనలు, ప్రవచనాలు

**ప్రతిరోజూ ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్:**

గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతిరోజూ ఒక సినీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు.
సెప్టెంబర్ 22న ఓజీతో ప్రారంభం, ఆ తర్వాత అఖండ-2, మన శంకరవరప్రసాద్ చిత్రాలకు పాటల విడుదల, సంగీత కచేరీలు
ప్రతి రోజు ప్రముఖ సినీ తారల హాజరుతో వేడుకలు

**ప్రత్యేక కార్యక్రమాలు:**

మిస్ విజయవాడ పోటీ
విజయవాడ ఐడల్ – యువ గాయకుల కోసం
2కే, 5కే, 20కే మారథాన్ రన్‌లు
హెలికాప్టర్ రైడ్స్, హాట్ ఎయిర్ బెలూన్ ప్రయాణాలు
అగ్ని అవార్డులు – సినీ, సోషల్ మీడియా రంగాల్లో పురస్కారాలు

ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ "మైసూరు దసరా తరహాలో విజయవాడలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము" అని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ దుర్గమ్మను దర్శించేందుకు వచ్చే భక్తులు కనీసం రెండు రోజులు విజయవాడలో ఉండి,ఈ ఉత్సవాలను ఆస్వాదించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## వైజాగ్ గ్లాస్ బ్రిడ్జిపై ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి** –సాగరనగరం విశాఖపట్నంలోని కైలాసగిరి కొండపై కొత్తగా నిర్మించిన గ్లాస్ స్కైవాక్‌పై ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఆసక్తికరంగా స్పందించారు. ఈ స్కైవాక్ చూడటానికి అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూనే, తనకు ఎత్తైన ప్రదేశాలంటే భయమని, అందుకే అక్కడికి వెళ్లే సాహసం చేయలేకపోవచ్చని సరదాగా వ్యాఖ్యానించారు. వచ్చే వారం ప్రారంభం కానున్న ఈ పర్యాటక ఆకర్షణపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.విశాఖలోని ఈ కొత్త స్కైవాక్ గురించి ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, "ఇది చూడటానికి ఎంతో అద్భుతంగా ఉంది. కానీ నాకు, ఎత్తైన ప్రదేశాలకు మధ్య ఓ సంక్లిష్టమైన సంబంధం ఉంది. అందుకే ప్రస్తుతానికి ఇంటి దగ్గరే ఉండి వీడియోలలో ఈ దృశ్యాలను చూసి ఆస్వాదిస్తాను" అని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆయన మాటలు ఈ ప్రాజెక్టుపై దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించాయి. కైలాసగిరిపై నిర్మించిన ఈ గ్లాస్ స్కైవాక్ సుమారు 262 మీటర్ల (860 అడుగులు) ఎత్తులో ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన స్కైవాక్‌లలో ఒకటిగా దీనికి గుర్తింపు లభించనుంది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత ఎత్తైన, పొడవైన గ్లాస్ బ్రిడ్జి రికార్డు చైనాలోని జాంగ్‌జియాజీ వంతెన పేరిట ఉంది. ఇది 300 మీటర్ల ఎత్తు, 430 మీటర్ల పొడవుతో సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు విశాఖ స్కైవాక్ కూడా అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రారంభానికి ముందే జాతీయ స్థాయిలో ఇంతటి ప్రచారం లభించడం విశేషం.

## ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** – ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు.అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం.మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు.ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు.సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలు భిన్న వైఖరులతో ముందుకు సాగుతున్నాయి.

## మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ బృహత్ ప్రక్రియకు పునాది




**మొదటిపేజీ తరువాయి** – సంక్లిష్టంగా ఉన్న జీఎస్టీని సరిదిద్దాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ చెప్పడం వల్లే జీఎస్టీ సంస్కరణలనే బృహత్ ప్రక్రియకు పునాది పడిందని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల పరోక్ష పన్ను విధానాన్ని సమూలంగా మార్చడం కోసం బ్యాక్‌గ్రౌండ్‌లో తమ బృందం చేసిన సమాంతర పనుల్ని గుర్తుచేసుకున్నారు.2024 జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సమయంలో జీఎస్టీపై తొలిసారి మోదీ తనకు సూచన చేశారని నిర్మల తెలిపారు. 'ఒకసారి జీఎస్టీని పరిశీలించండి, రేట్లలో ఇంత గందరగోళం ఎందుకు ఉంది? వ్యాపారాల్ని ప్రోత్సహి ంచేలా విధానాల్లో మార్పులు తీసుకురండి' అని మోదీ తనకు సున్నితంగా చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాతే 4 శ్లాబ్‌ల జీఎస్టీ విధానంలోని లోపాలు, ఎంఎస్ఎం ఈలు, స్టార్టప్‌లకు అనుమతుల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించే పనిలో తమ బృందం నిమగ్నమయ్యిందని వివరించారు.ఇన్‌కమ్ ట్యాక్స్‌లో మార్పులు తెస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపొందిస్తున్న సమయంలోనూ 'మీరు జీఎస్టీపై పనిచేస్తు న్నారు కదా' అంటూ మోదీ తనను మరోసారి అడిగారని నిర్మల చెప్పారు. అది వినగానే ఇక సమయం వచ్చిందని తనకు అనిపించిందని, 8ఏళ్లు పూర్తి చేసుకున్న జీఎస్టీని వెంటనే రివ్యూ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

**జీఎస్టీలో ఎలాంటి మార్పులు తేవాలన్నా జీఎస్టీ కౌన్సిల్ చేతిలోనే!**

2025 ఫిబ్రవరి 1 నుంచి మే 15 వరకు తాము సమీక్ష చేస్తూనే ఉన్నామని ఆమె చెప్పారు. మేలో ప్రధాని దగ్గరకు వెళ్లి తాను ఒక ప్రతిపాదనతో వచ్చానని, కొంత సమయం ఇస్తే వివరిస్తానని కోరగా ప్రధాని సరేనన్నారని నిర్మలమ్మ గుర్తుచేసుకున్నారు. అయితే జీఎస్టీలో ఎలాంటి మార్పులు తేవాలన్నా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు భాగమైన జీఎస్టీ కౌన్సిల్ చేతిలోనే ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఆరు రాష్ట్రాల మంత్రుల బృందం 'జీఓఎం' పరిశీలించింది. 12, 28 శ్లాబ్‌లను తొలగించి 5, 18 శాతం జీఎస్టీ శ్లాబ్?లు సహా సిన్‌గూడ్స్, లగ్జరీ గూడ్స్‌పై 40 శాతం ప్రత్యేక పన్ను రేట్లను జీఓఎం ఆమోదం తెలిపింది. తరువాత సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ కూడా ఈ ప్రతిపాదనను ఆమోదించింది.నిర్మలా సీతారామన్ జీఎస్టీ 2.0ను 'ప్రజల సంస్కరణ'గా అభివర్ణించారు. ఇది 140 కోట్ల మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అంటే నవరాత్రి మొదటి రోజు నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. దీని వల్ల సబ్బులు, కార్లు, షాంపూలు, ట్రాక్టర్లు, ఎయిర్ కండీషనర్లు వంటి 400 ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలు పన్ను రహితంగా మారనున్నాయి.రొట్టె,పాలు, పన్నీర్‌పై పన్ను ఉండదు.ఈవీలు,చిన్న కార్లపై 5%,ఇతర వైట్ గూడ్స్‌పై 18% పన్ను విధించనున్నారు. ఇది వరకు వ్యాపారాలకు అనుమతి కోసం నెల రోజుల సమయం పడితే, దాన్ని ఇప్పుడు మూడు రోజులకు తగ్గించారు.ఎక్స్‌పోర్టర్లకు వారంలోగా రీఫండ్లు వస్తాయి.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు



**మొదటిపేజీ తరువాయి** – పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 08 - 09 - 2025

# పాదుల శ్రీను మాతృమూర్తికి నివాళులు అర్పించిన మిత్ర బృందం



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన సెప్టెంబర్ 7** : సిపిఎం పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనువాస్ మాతృమూర్తి రామనర్సమ్మ గారు మరణించగా మహబుబాబాద్ లోని కృష్ణ కాలనీలో నివాళులర్పించి కామ్రేడ్ సాదుల శ్రీనువాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మిత్ర బృందం ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ఉపేందర్ , ఘనపురం అంజయ్య ,ఇనుగుర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఎదురెదురుగా రెండు కార్లు ఢీ

-ఇద్దరికీ తీవ్ర, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు



ముధోల్,సెప్టెంబంకి(తెలంగాణసేన న్యూస్): ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొని ఇద్దరికీ తీవ్ర,మరో ఇద్దరి కి స్వల్ప గాయాల పాలైన సంఘటన మండ లంలోని తరోడ గ్రామం వద్ద ఆదివా రం రాత్రి జరిగినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సీస్ తెలిపారు. ఆమె తెలిపి న వివరాలు ప్రకారం .. భైంసా నుండి నిజామాబాద్ కు కారులో వెళ్తున్న నిజామాబాద్ జిల్లా నీల గ్రామానికి చెందిన బలరాం, వర్ని గ్రామానికి చెంది న అనసూయలకు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. అదే విధం గా నిజామాబాద్ నుండి భైంసాకు కారులో వెళ్తున్న నిజామాబాద్ జిల్లా నీలా గ్రామానికి చెందిన అనురాధ, నవ్య శ్రీలకు స్వల్పగాయాలయ్యాయి అన్నారు.వెంటనే గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించా రు. మేరకు కేసు నమోదు చే సుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

# చంద్రగ్రహణం ఎఫెక్ట్.....

- రాజన్న ఆలయం మూసివేత
- నిర్మానుష్యంగా రాజన్న పరిసరాలు
- సోమవారం ఉదయం 7 గంటలకు సంప్రోక్షణ తర్వాత యధావిధిగా దర్శనాలు





**వేములవాడ,సెప్టెంబర్ 07 (తెలంగాణ సేన) :** సంపూర్ణ చంద్రగ్రహణం ప్రభావం కారణంగా ప్రముఖ శైవక్షేత్రం,దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం భక్తుల రాక లేక నిశ్శబ్దంగా మారింది.గ్రహణం ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు,శుద్ధి కర్మలు నిర్వహించిన ఆలయ అర్చకులు, శాస్త్రోక్త విధానాల ప్రకారం ఆలయ ద్వారాలను మూసివేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు సంప్రోక్షణ అనంతరం స్వామివారి దర్శనాలు యాధావిధిగా ప్రారంభమవుతయాని ఆలయ కార్యనిర్వాహణ అధికారి రమాదేవి తెలిపారు.

# జనజీవన ఫౌండేషన్ కమిటీ ఎన్నిక



**భైంసా:సెప్టెంబర్ 07:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్నంలో ముధోల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి యువకులు జనజీవన ఫౌండేషన్ అనే పేరుతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ ముధోల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పరుస్తూ ఈ ముధోల్ నియోజకవర్గంలో ఎవరికైనా ఆక్సిడెంట్ జరిగితే వాళ్ల కుటుంబీకులకు కావలసిన వస్తువులను కల్పించడం. ఎవరికైనా రక్తం అవసరం ఉంటే వారికి రక్త అందించడం. ఎవరికైనా చదివించలేకపోతున్నాం మా పిల్లలకి అనుకుంటే ముందుండి ఆ పిల్లలకు చదివించడం.ప్రభుత్వం నుండి వచ్చే స్కీములను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయడం తమ పిల్లల పెళ్లి చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులకు ఆదుకోవడం.ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కమిటీకి.గౌరవ అధ్యక్షుడు బర్ల రాజ్ కుమార్.అధ్యక్షులు.కొత్తూర్ శంకర్. ఉపాధ్యక్షుడు. గాడేకర్ గంగాధర్.ప్రధానకార్యదర్శి అంబేకార్ గంగాధర్. కార్యదర్శి గాయక్వాడ్ సాయినాథ్. కోశాధికారి చిలింకార్ లక్ష్మన్. సలహాదారుడు. పూజారి లక్ష్మన్. శ్రవణ్.గోరేకర్ సంతోష్. సంజు. ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# స్వర్ణగిరి గిరి ప్రదక్షణ లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణ గిరి పుణ్యక్షేత్రం లో శ్రవణా నక్షత్రం సందర్భంగా ఆదివారం గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య మాట్లాడుతూ స్వర్ణగిరి పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, శ్రావణ నక్షత్రం సందర్భంగా గురి ప్రదక్షణ లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ నాయకులు కుక్కుటకు చంద్రశేఖర్, బిజ్జాల శ్రీనివాస్, లెంకల్లపల్లి శ్రీనివాస్, తాటిపల్లి రవీందర్,తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం....

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి
- శోభాయాత్రలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు,డ్రోన్ కెమెరాలతో నిఘా
- క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన సిబ్బందిని , అధికారులను అభినందించిన ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 07 (తెలంగాణ సేన) :** జిల్లావ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియ పూర్తయింది.ఈ సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.నిమజ్జన శోభాయాత్రలను పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలతో పాటు, డ్రోన్ కెమెరాలను కూడా ఉపయోగించి నిఘా పెట్టారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా జరిగాయి. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు. నిమజ్జనాన్ని విజయవంతం చేయడానికి కష్టపడి విధులు నిర్వర్తించిన పోలీస్ సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రత్యేకంగా అభినందించారు. నిమజ్జన ప్రక్రియ శాంతియుతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు.

# నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల సాయం అందిస్తాం
- ఇప్పటి దాకా 2889 ఇండ్లు మంజూరు చేశాము..
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు కలెక్టర్ తో కలిసి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విప్





వేములవాడ, సెప్టెంబర్ 7 (తెలంగాణ సేన) : మిడ్ మానేర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ వెల్లడించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూపాయల 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపటి కృష్ణ దేవరాయలు, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీ
సేవలపై రోగులతో ఆరా







**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 7 (తెలంగాణ సేన)** : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, మేల్ వార్డుల్లో అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడ సేవలు ఎలా అందు తున్నాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రతి రోగికి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్యాధికారి రజితను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం గణపతి నిమర్జనం



**సిద్దిపేట జిల్లా** జగదేవపూర్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించి సాంప్రదాయ పద్ధతిలో గణపతి నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అది దేవుడు వినాయకుని అనుగ్రహం ఉంటుందని జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుపల్లి వెంకటేశం అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుబ్బ శ్రీనివాసరావు,పెద్ది శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్,అయిత బాలరాజ్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్పందించిన వ్యవసాయ అధికారులు

ఎట్టకేలకు కొత్తగూడ లో యూరియా సరఫరా కేంద్రం






**కొత్తగూడ తెలంగాణ సేన** : మండలంలోని పోగుళ్ల పల్లి పిఎసిఎస్ ( సొసైటీ ) కేంద్రం వద్ద ప్రతిరోజు యూరియా కోసం రైతన్నలు మహిళలు పెద్ద ఎత్తున క్యూలో నిలబడి ఉండడంతో ఇట్టి విషయాన్ని మంత్రి సీతక్కకు తెలపడంతో వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో కొత్తగూడ లో యూరియా సరఫరా కేంద్రము ను ప్రారంభించిన వ్యవసాయ మరియు సహకార శాఖ యంత్రాంగం అధికారులు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొత్తగూడ రైతులు

# సారు జర సూడు

మసీదు వద్ద మురికి నీరు



**నర్సంపేట తెలంగాణ సేన** : నర్సంపేట నేషనల్ హైవే 365 మల్లంపల్లి రోడ్డు మసీదు వద్ద చినుకు పడితే చిత్తడే నిత్యం మురికి నీరు ప్రవహిస్తుంది ఈ నీటినీ నిలవడం వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు వాహనదారులు ప్రజలు విన్నవించుకున్నారు.

# ఓటాయి లో గణనాథుని శోభాయానం



**కొత్తగూడ తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో పేరు గాంచిన గ్రామం ఓటాయి ఇక్కడ ప్రకృతిలో విరబూసిన పుష్పాలు ప్రతిరోజు శ్రీ సీతారామచంద్రస్వామి శివాలయంలో ధూప దీప నైవేద్యాలు లతో.. పండిట్ భాను ప్రసాద్ శాస్త్రి వేద మంత్రోచ్చారణ పూజలు నిర్వహించి భక్తులకు నిత్యా అన్నదానం తో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు ఇక్కడ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారమై నిలుచును నేడు భక్తుల ఔదత్యం తో గణనాధుని ఊరేగింపు శోభాయానం అంగరంగ వైభవంగా నిర్వహించారు

# ఘనంగా సిరి యూత్ గణపతి నిమర్జన మహోత్సవం

వేలం పాటలో కలశం 12500 కు కైవసం చేసుకున్న జగ్గయ్యగారి శేఖర్



**తెలంగాణ సేన, సిద్దిపేట జిల్లా** గజ్వేల్ భారత్ నగర్ సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించి ముగింపు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు, వేలంపాటలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ అత్యధిక వేలం పాటపాడి 125000 రూపాయలకు కలశం కైవసం చేసుకున్న అంతరం వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గణపతి విగ్రహం ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించడం జరుగుతుందని,గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం ఉంటుందని వేలం పాటలో కలశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, సిరి యూత్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ పాలన.. శిశువులకు రక్షణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను లోతుగా అధ్యయనం చేసి,

**కేసీఆర్ పాలన.. శిశువులకు రక్షణ**

**మరోసారి చాటి చెప్పిన 'ఎస్ఆర్ఎస్-2023' నివేదిక**

**2023లో రాష్ట్రంలో 18కి తగ్గిన శిశుమరణాల రేటు**

**ఐఎంఆర్ జాతీయ సగటు 25, గుజరాత్‌లో 20**

**కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌లతో అద్భుత ఫలితాలు**

**2014లో ప్రతి వెయ్యి శిశు**

**జననాలకు 39 మరణాలు**

**పదేండ్లలోనే సగానికిపైగా**

**శిశుమరణాల రేటు తగ్గుదల**

**'కిట్'ల పథకాలను నిలిపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**



పరిష్కారం కోసం సామాజిక, ఆర్థిక కోణాల్లో ఆలోచించి, భవిష్యత్తును అంచనా వేసి ఒక పథకానికి రూపకల్పన చేసి, అమలు చేసినప్పుడే అది విజయవంతం అవుతుంది. సామాజికంగా అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను లోతుగా అధ్యయనం చేసి, పరిష్కారం కోసం సామాజిక, ఆర్థిక కోణాల్లో ఆలోచించి, భవిష్యత్తును అంచనా వేసి ఒక పథకానికి రూపకల్పన చేసి, అమలు చేసినప్పుడే అది విజయవంతం అవుతుంది. సామాజికంగా అద్భుతమైన ఫలితాలు వస్తాయి.ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ 'కేసీఆర్ కిట్'. మాతాశిశు సంరక్షణ కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చిందని తాజాగా మరోసారి నిరూపితమైంది. 2023లో తెలంగాణలో శిశుమరణాల రేటు భారీగా తగ్గిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు 'శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్-2023' (ఎస్ఆర్ఎస్) నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2023లో రాష్ట్రంలో శిశుమరణాల రేటు (ఐఎంఆర్) 18గా నమోదైంది. రాష్ట్రం ఏర్పడే నాటికి 2014లో శిశు మరణాల రేటు 39గా పదేండ్లలోనే సగానికి పైగా తగ్గిందన్నమాట.ఇదే సమయంలో జాతీయ సగటు ఐఎంఆర్ 25గా నమోదైనట్టు నివేదిక వెల్లడించింది. అంటే దేశంలో నమోదయ్యే ప్రతి వెయ్యి శిశు జననాల్లో 25 మంది మరణిస్తున్నారన్నమాట. దేశంలో అత్యధిక శిశు మరణాల రేటు నమోదవుతున్న రాష్ట్రాలుగా బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ నిలిచాయి. 2023లో ప్రతి వె య్యి జననాలకు 37 మంది శిశువులు మరణించినట్టు నివేదిక స్పష్టంచేసింది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఐఎంఆర్ 20గా నమోదైంది. అంటే కిట్‌తో రక్షణశువులను రక్షించడం అంటే తెలంగాణ భవిష్యత్తును కాపాడటమే అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భావించారు. అందుకే శిశు మరణాలను తగ్గించేందుకు తీవ్ర కసరత్తు చేశారు. కమిటీలు, నివేదికలు, చర్చోపచర్చల అనంతరం కేసీఆర్ కిట్ అనే పథకానికి రూపకల్పన చేశారు. నిరుపేద గర్భిణులను ఆదుకునే మానవీయ కోణంతోపాటు సామాజిక మార్పు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన నవజాత శిశువులను అందించడం లక్ష్యాలుగా 'కేసీఆర్ కిట్' పథకాన్ని అమలు చేశారు. 2017 జూన్ 2న ప్రారంభమైన ఈ పథకం మాతాశిశు సంరక్షణలో విప్లవాత్మక మార్పులకు కారణమైంది. ఈ పథకం కింద గర్భిణులకు గరిష్ఠంగా రూ.15 వేల సాయం అందించారు. మగబిడ్డ పుడితే రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వేల నగదు చొప్పున అందజేశారు. దీంతోపాటు రూ.2 వేల విలువైన కిట్‌ను అందజేశారు. ఈ కిట్‌లో బాలింతకు, నవజాత శిశువుకు ఉపయోగపడే 14 రకాల వస్తువులను పొందుపరిచారు. దోమతెర, బేబీ ఆయిల్, బేబీ సోప్, బేబీ క్రీమ్, బేబీ షాంపూ, రెండు టవళ్లు, బేబీఈ న్యాప్కిన్స్, 2 జతల దుస్తులు, సోప్‌బాక్స్, ఆటవస్తువులు, తల్లి కోసం రెండు చీరలు, రెండు సబ్బులు, కిట్ బ్యాగ్, ప్లాస్టిక్ బకెట్ వంటివి కిట్ రూపంలో అందజేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సుమారు 13.90 లక్షల మంది గర్భిణులకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఇందుకోసం దాదాపు రూ.1,262 కోట్లను ఖర్చు చేశారు.న్యూట్రిషన్ కిట్‌తో బలంగర్భిణులకు కేసీఆర్ కిట్ అందజేసినా కొన్ని జిల్లాల్లో మాతా శిశుమరణాల రేటు అనుకున్న స్థాయిలో నియంత్రణ కాలేదు. దీంతో కేసీఆర్ ప్రభుత్వం మరోసారి లోతుగా అధ్యయనం చేయించగా, కొన్ని జిల్లాల్లో గర్భిణులు పోషకాహార లోపంతో బాధపడుతున్నట్టు గుర్తించారు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి పోషకాహార పథకం సరిపోవడం లేదని తెలుసుకున్నారు. దీంతో గర్భిణులకు అదనపు పోషకాహారం అందించేందుకు 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్' పథకానికి రూపకల్పన చేశారు.2022 డిసెంబర్ 21 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించారు. ముందుగా అత్యధికంగా ఎనీమియా (రక్తహీనత) ప్రభావం ఉన్న 9 జిల్లాలు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో ప్రారంభించారు.ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశారు. ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్లను అందించి హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచడం, రక్తహీనతను తగ్గించడం ఈ కిట్ల లక్ష్యం. ఒక్కో న్యూట్రిషన్ కిట్‌లో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్ ఒక కిలో, కిలో ఖర్జూర, మూడు ఐరన్ సిరప్ బాటిళ్లు, అరకిలో నెయ్యి, ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు, కప్పు, ప్లాస్టిక్ బాటిల్‌ను అందజేశారు. ఒక్కో గర్భిణికి రెండు చొప్పున కిట్లను సరఫరా చేశారు. ఈ పథకం అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. మహిళలను రక్తహీనత నుంచి బయటపడేసింది.రేవంత్ సర్కారు నిర్లక్ష్యందేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'కేసీఆర్ కిట్' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. కేసీఆర్ కిట్‌ను ఆదర్శంగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఎన్టీఆర్ బేబీ కిట్' అనే పేరుతో అమలు చేస్తున్నది. కానీ తెలంగాణలో మాత్రం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కిట్ పథకాన్ని ఆపేసింది. దీంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రాజకీయ కక్షతో నిరుపేదల పొట్టకొడతారా? అంటూ ప్రజలు మండిపడ్డారు.దీంతో కేసీఆర్ కిట్‌ను మదర్ అండ్ చైల్డ్ హెల్త్(ఎంసీహెచ్) కిట్‌గా పేరు మార్చి అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ అది ప్రకటనలకే పరిమితమైంది. కిట్ల సరఫరాతో పాటు ప్రభుత్వ దవాఖానలో ప్రసవం జరిగితే ఇచ్చే ఆర్థికసాయం కోసం ప్రజలు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. సామాజిక విప్లవానికి నాంది పలికిన పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# వారి విజ్ఞతకే వదిలేస్తున్న 'కొంతకాలంగా మా పార్టీపైన,

**ఎవరికి లబ్ధి చేకూర్చేందుకో వారికే తెలియాలి?**

**దిగజారుడు రాజకీయాలు ఏమాత్రం**

**మంచివి కావు**

**అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన నిజాలు కావు**

**కేసీఆర్‌ను సీఎం చేసేందుకు**


**కలిసికట్టుగా కదులుతం**

**ద్రోహుల చేతుల్లోంచి తెలంగాణను**

**కాపాడుకుంటం**

**బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి**

**హరీశ్‌రావు వ్యాఖ్యలు**



నాపైన కొన్ని రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న వ్యాఖ్యలనే వారు కూడా చేశారు.. వారు ఏ విధంగా అలా మాట్లాడారో? ఎవరి లబ్ధికోసం ఆ విధంగా వ్యవహరించారో? వారి విజ్ఞతకే వదిలేస్తున్న' అని మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశానాపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నరు 'కొంతకాలంగా మా పార్టీపైన, నాపైన కొన్ని రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న వ్యాఖ్యలనే వారు కూడా చేశారు.. వారు ఏ విధంగా అలా మాట్లాడారో? ఎవరి లబ్ధికోసం ఆ విధంగా వ్యవహరించారో? వారి విజ్ఞతకే వదిలేస్తున్న' అని మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ కవిత తనను‌ద్దేశించి చేసిన ఆరోపణలపై ఆయన పరోక్షంగా స్పందించారు.లండన్ పర్యటన ముగించుకొని శనివారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో రెండున్నర దశాబ్దాలుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా.. తెలంగాణ సాధన, అనంతరం అభివృద్ధిలో చూపిన స్పందించారు. లండన్ పర్యటన ముగించుకొని శనివారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ నాయకత్వంలో రెండున్నర దశాబ్దాలుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా.. తెలంగాణ సాధన, అనంతరం అభివృద్ధిలో చూపిన నిబద్ధత, పోషించిన పాత్ర ప్రతిఒక్కరికీ తెలిసిందేనని ఉద్ఘాటించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో నిర్విరామంగా శ్రమించి నిర్మించిన వ్యవస్థలను రేవంత్‌రెడ్డి సర్కారు నిర్వీర్యం చేస్తున్నదని నిప్పులు చెరిగారు. 21 నెలల్లోనే అన్ని రంగాలను భ్రష్టు పట్టిస్తూ ప్రజలను కష్టాల్లోకి నెట్టిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓ వైపు యూరియా కోసం రైతాంగం, మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అరిగోస పడుతున్న వేళ ఈ దిగజారుడు రాజకీయాలు మంచివి కాదని హితవు పలికారు. దురుద్దేశంతో ఎవరు మాట్లాడినా పట్టించుకోబోమని తేల్చిచెప్పారు.విపత్కర పరిస్థితుల్లో ఉన్న తెలంగాణ ప్రజానీకాన్ని ఆదుకోవడమే తమ ముందున్న లక్ష్యమని స్పష్టంచేశారు. 'మేము తెలంగాణ సోయి ఉన్నవాళ్లం.. బాధ్యతనెరిగిన వాళ్లం.. ద్రోహుల చేతుల్లోంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడమే మా కర్తవ్యం' అని పునరుద్ఘాటించారు. అందుకోసమే సమయాన్ని వెచ్చిస్తామని, ఆ దిశగా అలుపెరగని కృషి చేస్తామని స్పష్టంచేశారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొనేందుకు, ప్రజల కష్టాలను దూరం చేసేందుకు కలిసికట్టుగా కదులుతామని ప్రకటించారు. దుష్ప్రచారం, తప్పుడు ఆరోపణలు తమ దృఢ సంకల్పాన్ని దెబ్బతీయబోవని వెల్లడించారు.వంటేరు ప్రతాప్‌రెడ్డికి పరామర్శతెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ పరమపదించిన నేపథ్యంలో హరీశ్‌రావు జగదేవపూర్ మండలం దౌలాపూర్ వెళ్లారు. వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. బీహెచ్ఈఎల్ కార్మిక నేత, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.కొంతకాలంగా నాపై, బీఆర్ఎస్‌పై ఎందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారో? ఎవరి మేలు కోసం ఆ విధంగా మాట్లాడుతున్నారో? వారికే తెలియాలి..అబద్ధాలు మాట్లాడి అభాండాలు వేసినంత మాత్రాన అవి నిజాలు కావు.

# హెూంమంత్రి ఎక్కడ?.. రాష్ట్రంలో అదుపు తప్పుతున్న శాంతిభద్రతలు రాష్ట్రంలో వేలమంది పనిచేస్తున్న పోలీ సు శాఖ



ప్రత్యేకంగా ఓ మంత్రి లేకపోవడం తో అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వర కూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానిస్టేబుళ్ల నుంచి ఎస్పీ స్థా యి అధికారుల వరకూ కొంద రు ఖాకీలు చేస్తు న్న అరాచకాలు మొత్తం వ్యవస్థకు మకిలి పట్టిస్తున్నాయి. అర్ధవార్షిక క్రైమ్ రివ్యూలో నేరాల పెరుగుదలపై ఆందోళనసుమారు 4 కోట్ల మంది తెలంగాణ ప్రజానీకానికి 90వేలమందికిపైగా పోలీసులు120 మందికిపైగా ఐపీఎస్‌లు.. పదుల సంఖ్యలో నాన్‌క్యాడర్ ఎస్పీలు.ఇంత బలమైన వ్యవస్థ గత పదేండ్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ఆదర్శంగా నిలిచిందిఇప్పుడు దృఢమైన నాయకత్వ లేమికి తోడు.. పోలీసు వ్యవస్థ బాగోలు పట్టించుకునే హెూంమంత్రి లేకపోవడంతో వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. పట్టపగలే దోపిడీలు, హత్యలు, మానభంగాలు నిత్యకృత్యమవుతుండటంతో.. 'తెలంగాణ హెూంమంత్రి ఎక్కడ?' అంటూ పౌరులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో వేలమంది పనిచేస్తున్న పోలీ సు శాఖకు ప్రత్యేకంగా ఓ మంత్రి లేకపోవడం తో అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వర కూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానిస్టేబుళ్ల నుంచి ఎస్పీ స్థా యి అధికారుల వరకూ కొంద రు ఖాకీలు చేస్తు న్న అరాచకాలు మొత్తం వ్యవస్థకు మకిలి పట్టిస్తున్నాయి. డీసీపీ స్థాయి అధికారులే కొందరు రాజకీయ నేతల అండ చూసుకొని.. స్టేషన్లలో సెటిల్‌మెంట్లు చేయడం, రియల్ ఎస్టేట్ దందాల్లో తలదూర్చడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో నీతికి, నిజాయితీకి ప్రతిరూపమైన పోలీసు వ్యవస్థ కీర్తి నానాటికి దిగజారిపోతున్నది. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పుతున్నట్టు, నేరాల సంఖ్య పెరిగిపోతున్నట్టు అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.తెలంగాణలో ఎటు చూసినా దోపిడీలు, దొంగతనాలు, హత్యల ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. తుపాకులతో కాల్చుకోవడం, అమాయకులను బెదిరించి భూములు లాక్కోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లైంగిక వాంఛలు తీర్చుకోవడానికి చిన్నారులను కూడా హత్య చేస్తున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. బాధితులకు అండగా ఉండాల్సిన వ్యవస్థ.. కొందరు రాజకీయ నాయకులకు కొమ్ము కాస్తుండటాన్ని డు . గత 21 నెలల కాలంలో కనీసం నాలుగైదు సార్లు కూడా పోలీసుశాఖపై సీఎం స్థాయిలో సమీక్షలు జరగలేదంటే అతిశయోక్తికాదు.పెరిగిపోతున్న దారుణమైన నేరాలు..రాష్ట్రంలో క్రైమ్ రేట్ దారుణంగా పెరిగిపోతున్నది. తీవ్రమైన నేరాల్లో నిరుటితో పోలిస్తే 22.53 శాతం పెరుగుదల కనిపించింది. ఇటీవల అర్ధవార్షిక క్రైమ్ రివ్యూలో నేరాల పెరుగుదలపై డీజీపీ జితేందర్ ఆందోళన వ్యక్తంచేశారు. నడిరోడ్లపైనే దారుణంగా నరికి చంపుతున్న ఉదంతాలు నెలలో కనీసం రెండు జరుగుతున్నాయి. నీళ్లు తాగినంత ఈజీగా పట్టపగలే హత్యలు చేస్తున్నారు. ఇక అంతర్రాష్ట్ర దొంగలు రాష్ట్రంలో తిష్టవేశారని స్వయంగా డీజీపీనే అంగీకరిస్తూ, జాగ్రత్త పడాలని హెచ్చరించినా చర్యలు చేపట్టలేదు. క్షేత్రస్థాయిలో సరైన చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్రంలో దొంగతనాలు, దోపిడీలు భారీగా పెరిగిపోయాయి. తాజాగా నగరంలో ఖజానా జ్యూయలరీస్‌లో జరిగిన దోపిడీ సంచలనంగా నిలిచింది. 2024లో రోజుకు 78 చొప్పున దొంగతనం, దోపిడీ కేసులు నమోదయ్యాయి.ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా చీటింగ్ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో కిరాయి హత్యలు మళ్లీ విపరీతంగా పెరుగుతున్నాయి. నిరుడు నేరాలన్నిటిలో 10 శాతం క్రైమ్ రేట్ పెరుగుదల నమోదైంది. ఈ ఏడాది గడిచిన ఏడు నెలల్లో ఇప్పటికే 8 శాతం పెరిగినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలపై సైతం నేరాల సంఖ్య 10 శాతం పెరిగినట్టు సమాచారం. నిరుడు మహిళల హత్యలు 13.15 శాతం పెరిగాయి. ఆడబిడ్డలను ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులు 363కు పెరిగాయి. ఇక రేప్‌కేసుల్లో 29 శాతం పెరుగుదల నమోదైంది. దీంతో మహిళలను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని చెప్తున్న మాటలు అవాస్తమని తేలిపోయింది.పని ప్రదేశాల్లో మహిళలు, ఆఖరికి మహిళా పోలీసులకు కూడా రక్షణ కరువైనట్టు తెలుస్తున్నది. పోష్ యాక్టుతో తీసుకుంటున్న చర్యలు బయటికి పొక్కనీయడం లేదు. మహిళలపై జరుగుతున్న వేధింపుల వివరాలను కూడా తొక్కిపెడుతున్నారు. ఇక ఎస్సీలు, ఎస్టీలపై నమోదైన దాడులు.. ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు అద్దం పడుతున్నాయని పలువురు అంటున్నారు. 2023లో ఎస్సీ, ఎస్టీలపై 1,877 కేసులు నమోదు కాగా.. గతేడాది 11 నెలల్లోనే 2,257 (20.24శాతం) కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది పెద్ద ధన్వాడ దళితులపై జరిగిన దాడులు ఇప్పటికే ప్రభుత్వానికి మచ్చను తీసుకొచ్చాయి.పూర్తిస్థాయిలో సమీక్షలు.. చర్యలు ఏవి?రాష్ట్రంలో సైబర్ నేరాలు దారుణంగా పెరుగుతున్నాయి. పౌరుల సొమ్మును నేరగాళ్లు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మరోవైపు డ్రగ్స్ రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్నాయి. ప్రతిరోజూ టన్నులకొద్దీ గంజాయి దొరుకుతున్నది. పోలీసులు, ఈగల్ బృందాలు, ఎక్సైజ్‌శాఖ, ఆఖరికి కేంద్ర సంస్థలు కూడా గంజాయి, ఇతర సింథటిక్ డ్రగ్స్‌ను భారీగా స్వాధీనం చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం భారీగా పెరిగింది. 2024లో 1942 కేసులు నమోదు చేసి.. 4,682 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.142 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు సెల్‌ఫోన్ దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి. కొన్ని అంతర్రాష్ట్ర ముఠాలు తెలంగాణలో తిష్టవేసి మరీ దోపిడీలకు పాల్పడుతున్నారు. మహిళలపై దాడులు, వేధింపులకు అడ్డూ అదుపు లేదు. స్టేషన్లకు వచ్చే మహిళలను పోలీసులే ట్రాప్ చేస్తూ.. వివాహేతర సంబంధాలు కొనసాగిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. వీటన్నింటిపై ప్రతినెల సమీక్షలు చేసి, రిపోర్టులు తీసుకొని, పెరిగిన నేరాలను అదుపు చేసేలా హెూం మంత్రి పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండాలి. సిబ్బంది తప్పులు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే వ్యవస్థ లేకపోవడంతో ఉన్నతస్థాయి ఆదేశాలు పట్టించుకోవడం లేదు. వెరిసి తెలంగాణలో క్రైమ్ రేట్ నానాటికీ పెరిగిపోతూ ఉన్నది

## ఈ నెల 12 న టి యు జేఏసీ మహాధర్నా

**వారసిగూడలో టి పి యు ఎస్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 12 న టి యు జేఏసీ ధర్నా ను జయప్రదం చేయాలంటూ తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి (టిపియుఎస్): వ్యవస్థపాక అధ్యక్షులు గుండా యాదగిరి ఆధ్వర్యంలో వారసిగూడ చౌరస్తా లో కరపత్రం ఆవిష్కరాన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ఓయు రిటైర్డ్ ప్రొఫెసర్, భాగయ్య, బీసీ జేఏసీ నాయకులు కోలా జనార్దన్,టి జేఏసీ నాయకులు బండి రమేష్ లు ముఖ్య అతిథులు గా పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర పీడితను తొలగించుకొని తెలంగాణను తెచ్చుకున్న ఉద్యమకారులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, మంత్రులుగాని,ఎమ్మెల్యేలు గాని ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కొరకు,స్వపరిపాలన కోసం ఆత్మాభిమానం తో చేసిన ఉద్యమకారుల పోరాటాలను గుర్తుపెట్టుకోలేదని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 12వ 2025 తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే (టి యు జేఏసీ) మహా ధర్నాను ఏర్పాటు చేస్తున్నామని ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు తెలంగాణ కొరకు పోరాడిన ప్రతి ఒక్కరు పాల్గొని టియుజేఏసికి నైతిక మద్దతునిస్తూ.. మహాధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మహాధర్నా తర్వాత తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా: పాండుగౌడ్, సాయిబాబు, మోత్కూరు మల్లేశం, యాదగిరి, గణేష్ , జనార్దన్ రెడ్డి , నాచాం శంకర్, కృష్ణ , యాదమ్మ తదితరులతో పాటు తెలంగాణ ప్రజలు పాల్గొన్నారు.

## నర్సింగ్ కాలేజీల అనుమతుల్లో గోల్‌మాల్!




రాష్ట్రంలో కొత్త నర్సింగ్ కాలేజీల అనుమతుల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ కాలేజీల అనుమతులన్నీ ఓ మంత్రి సన్నిహితులకే దక్కినట్టు సమాచారం. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో 2 ప్రైవేటు కాలేజీలకు అనుమతులు ఇవ్వగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 19 నెలల్లో 35 నర్సింగ్ కాలేజీలకు అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో కొత్త నర్సింగ్ కాలేజీల అనుమతుల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ కాలేజీల అనుమతులన్నీ ఓ మంత్రి సన్నిహితులకే దక్కినట్టు సమాచారం. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో 2 ప్రైవేటు కాలేజీలకు అనుమతులు ఇవ్వగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 19 నెలల్లో 35 నర్సింగ్ కాలేజీలకు అనుమతులు ఇచ్చారు. వీటిలో ఒక్కో కాలేజీ నుంచి రూ.60 లక్షల నుంచి కోటి వరకు వసూలు చేసినట్టు వినికిడి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరైనా కొత్త నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలంటే సంబంధిత శాఖ మంత్రి సంతకం చేసిన తర్వాతే ఆ అప్లికేషన్ ఫైనల్ అవుతున్నట్టు సమాచారం.ఇప్పటికే పలు నర్సింగ్ కాలేజీలు ఉన్న సదరు మంత్రి సన్నిహితులు సిండికేట్‌గా ఏర్పడి కొత్త వారికి కాలేజీలు దక్కకుండా చక్రం తిప్పుతున్నట్టు తెలిసింది. దరఖాస్తులకు సైతం ధర నిర్ణయించి, వాటిని కూడా అందుబాటులో ఉంచడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నర్సింగ్ కాలేజీలే కాకుండా ఎవరైనా ఒకేషనల్ కాలేజీ (ఏఎన్ఎమ్, ఎమ్ఎల్టీ కోర్సులు) కోసం అనుమతి కావాలని అధికారులను సంప్రదిస్తే సదరు మంత్రి నుంచి ఓ లెటర్ తేస్తేనే పని అవుతుందని నిర్మొహమాటంగా చెప్తున్నట్టు సమాచారం.చక్రం తిప్పుతున్న మహిళా అధికారిలెంగాణ నర్సింగ్ కౌన్సిల్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మహిళా అధికారి అన్ని తానై చక్రం తిప్పుతున్నట్టు సొంత శాఖ అధికారులే చెప్తున్నారు. ఏండ్లుగా ఒకే సీటులో పాతుకుపోయిన ఆ అధికారిణి త్వరలో రిటైర్ కావాల్సి ఉండటంతో పదవీ కాలాన్ని పొడిగించుకునేందుకు పైరవీలు మొదలుపెట్టినట్టు తెలిసింది. ప్రస్తుతం ఆ అధికారిణి సొంత కారును వాడుకుంటూనే.. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ నుంచి కారును అద్దెకు తీసుకున్నట్టు లెక్కలు చూపుతూ నెలకు రూ.35 వేలు బిల్లులు మంజూరు చేయించుకున్నట్టు సమాచారం. అలా ఇప్పటివరకు సుమారు రూ.45 లక్షలు కాజేయడంతోపాటు నిబంధనలు పాటించని నర్సింగ్ కాలేజీల నుంచి రూ.లక్షల్లో వసూలు చేసుకున్నట్టు, కొత్త కాలేజీలకు అనుమతులిచ్చేందుకు తన వాటా కింద రూ.15-20 లక్షలు తీసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సర్కారు పర్యవేక్షణ ఏదీ?రాష్ట్రంలో సిండికేట్‌గా ఏర్పడిన కొందరికే కొత్త నర్సింగ్ కాలేజీల అనుమతులు ఇస్తున్నారని, నిబంధనలతో పని లేకుండానే వారికి అనుమతులు కట్టబెడుతున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వ పెద్దలకు సన్నిహితంగా ఉన్న కొందరు వ్యక్తులు తమ కనుసన్నల్లో ఈ దందాను నడుపుతున్నట్టు సమాచారం. దీనిపై రేవంత్‌రెడ్డి సర్కారు దృష్టి సారించకపోవడం, నర్సింగ్ కాలేజీల అనుమతుల్లో అక్రమాలను నిరోధించేందుకు చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే బుద్ధిచెప్తం



స్థానిక సంస్థల ఎన్నికలలోపే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో సర్కార్‌కు బుద్ధిచెప్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో సర్కార్‌కు బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో నిరుద్యోగులు ధర్నా నిర్వహించారు. 'చట్టబద్ధత గల జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి. గ్రూప్ -2 రెండువేలు, గ్రూప్-3 మూడువేల ఉద్యోగాలు వెంటనే ప్రకటించాలి. 20 వేల పోలీస్ జాబ్స్, 7,500 జీపీవో ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం త్యాగరాయగానసభ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాయకులు కయ్య వెంకటేశ్, శంకర్ నాయక్, బాలకోటి, రవికుమార్, శ్రీను, సంపత్, మధుగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడుస్తున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు చిక్కడపల్లి లైబ్రరీకి వచ్చిన రాహుల్‌గాంధీ రెండేండ్లు గడుస్తున్నా తమకు ఇచ్చిన హామీలపై ఏ మాత్రం స్పందించడం లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి 54 సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చినా.. సచివాలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిక్కడపల్లి నగర గ్రంథాలయం వద్ద నిరుద్యోగులతో రెండు నిమిషాలు మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు.